ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/65/2024

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 14.08.2024 (బుధవారం) నుండి 18.08.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 27 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- **వర్షాధార ప్రత్తి, మొక్కజొన్న, కంది మరియు పేరుశనగ పంటలలో ఆఖరి అంతర కృషి తరువాత గొడ్డు చాలును వేసుకోవడం వలన తరువాత కురిసే వర్షాల ద్వారా లభించే తేమను సంరక్షించుకోబడి పంటకు ఎక్కువ కాలం తేమ లభ్యమవుతుంది.**

**వరి**

- ఇప్పటివరకు నార్లు పోయని రైతాంగం, వర్షాలను సద్వినియోగము చేసుకొని పొలాలను దమ్ము చేసి వరి పంటను నేరుగా విత్తే పద్దతిలో విత్తుకోవడము వలన సమయము మరియు పెట్టుబడి ఆదా చేసుకోవచ్చు.
- నీరు ఆలస్యంగా వచ్చి దీర్ఘకాలిక వరి రకాల నారు నాటు పెట్టుకోవడం ఆలస్యమైన ప్రాంతాలలో, 50రోజుల వయస్సు ఉన్న నారు ఆకు చివరలను త్రుంచి వేసి కుదురుకు 4 నుండి 6 మొక్కల చొప్పున నాటువేయాలి.
- చదరపు మీటరుకు 66 మొక్కలు ఒచ్చేలాగా 15X10 సెం.మీ దూరంలో నాటుకోవాలి.
- సిఫారసు చేసిన నత్రజని మోతాదులో సగభాగం నాటుపెట్టుకునే సమయంలో వేసుకొని మిగిలిన సగాభాగాని 20రోజుల వ్యవధిలో రెండు సార్లు పైపాతుగా అందించాలి.
- దీర్ఘకాలిక వరి రకాలలో మొదటి దఫా పైపాటు ఎరువులను పంట బాగా దుబ్బు చేసే దశలో నీటిని తీసివేసి అందించాలి. మరలా 48గంటల తరువాత నీటిని పెట్టాలి.
- 25 మరియు 21 రోజుల వయస్సు ఉన్న మధ్యకాలిక మరియు స్వల్పకాలిక వరి రకాలను నాటు పెట్టుకోవాలి.

- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు ఎకరాకు సరిపోయే నారుమడికి 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3సిజి గుళికలను ఇసుకలో కలిపి చల్లి నట్లయితే ప్రధాన పొలంలో పంటను 15-20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి కాపాడుకోవచ్చును.
- నాటు పెట్టిన తర్వాత ప్రతి 2మీటర్లకు కాలిబాటను తీయటం వలన గాలి వెలుతురూ బాగా ప్రసరించడంతో బాటు సుడిదోమ ఉధృతిని నివారించవచ్చు. అదేవిధంగా రైతులు ఎరువులు మరియు పురుగు మందులు పంటకు అందించడానికి సులువుగా ఉంటుంది.
- **ముందస్తు చర్య నివారణ భాగంగా ఎకరానికి 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 సిజి గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య వేసుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు మరియు ఉల్లి కోడును నివారించుకోవచ్చును..**
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.

## ప్రత్తి

- ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకొని వర్షాధార ప్రత్తి పంటలో మొదటి దఫా, రెండవ దఫా మరియు మూడవ దఫా పైపాటు నత్రజని మరియు పొటాషియం ఇచ్చే ఎరువులను 20, 40 మరియు 60 రోజుల తరువాత పంటకు అందించాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
  - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి

## మొక్కజొన్న

- **రెండవ దఫా 1/3 వంతు పైపాటు నత్రజని మోకాలి ఎత్తు దశలో, మూడవ దఫా 1/3వంతు నత్రజని, మిగిలిన సగభాగం పొటాషియం ఎరువులను పూత దశలో నేలలో తేమ ఉన్నప్పుడు అందించాలి.**
- **మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించినట్లయితే, నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.**
- **మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను.**

## సోయాచిక్కుడు

- **ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు**
  - **గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి**
  - **ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి**

**పెసర మరియు మినుములు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో తెల్లదోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.
- మారుక మచ్చల పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే 0.2 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో కాయ అభివృద్ధి దశలో ఆలస్యంగా వచ్చే టిక్కా అకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మీ. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- బెండలో తెల్లదోమ నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి